మార్చి 18, 2004

## సరళీకృత స్థానిక పౌరుల 25,000 అమెరికన్ డాలర్ల చెల్లింపు పథకం - పెట్టుబడిదారుల భద్రత - బహిర్గతం చేయాల్సిన అంశాలు - అవసరాలు

ఎపిడిఆర్ 64, ఫిబ్రవరి 4, 2002 ననుసరించి భారతీయ రిజర్వు బ్యాంకు స్థానిక పౌరులను ఏడాదికి 25,000 మించని అమెరికన్ డాలర్లకు చెల్లింపును అనుమతిస్తూ, ఓ పథకాన్ని అమలులోకి తీసుకొనివచ్చింది. దీని క్రింద కరెంటు లేదా క్యాపిటల్ ఎకౌంట్ లేదా రెండూ కలసి ఉన్న లావాదేవీల కోసం, స్థానిక పౌరులు యేడాదికి 25,000 అమెరికన్ డాలర్ల వరకు చెల్లించే సౌకర్యం ఉంది.

తత్ఫలితంగా దేశంలో గల విదేశీ బ్యాంకులు, భారతీయ బ్యాంకులు ఈ పథకం కింద స్థానిక పౌరుల నుండి డిపాజిట్లను ఆహ్వానించసాగాయి. విదేశీ ద్రవ్య డిపాజిట్లను తత్సంబంధమైన నిధులను తమ విదేశీ శాఖలలో/కేంద్రాలలో ఉంచాల్సి ందిగా, వాటిపై నిర్ధిష్టమైన వడ్డీ రేటును ప్రకటిస్తూ దినపత్రికలలో వచ్చిన బ్యాంకుల వ్యాపార ప్రకటనలను బ్యాంకు గమనించింది. ఈ ప్రకటనలలో డిపాజిట్లకు సంబంధించి పెట్టుబడుల భద్రత గురించి బహిర్గతం చేయాల్సిన అన్ని అంశాలను ప్రకటించడం లేదని బ్యాంకు గమనించింది. భారత్‌లో వ్యాపార సంబంధమైన ఉనికి లేని విదేశీ సంస్థలు చేస్తున్న ఈ డిపాజిట్ ప్రకటనలు బ్యాంకుకు ఆందోళన కల్గిస్తున్నాయి.

ఈ కారణంగా లైసెన్సు పొందిన బ్యాంకింగ్ కంపెనీ తప్ప, ఏ ఇతర సంస్థా, విదేశ్ ద్రవ్య డిపాజిట్లను ఆహ్వానించరాదని బ్యాంకు నిర్ణయించింది. అలాగే భారత్‌లో వ్యాపార ఉనికి లేని భారతీయ, విదేశీ బ్యాంకులన్నీ స్థానిక పౌరుల నుండి విదేశాల్లో గల తమ బ్యాంకు తరపున గాని, అక్కడ గల తమ బ్యాంకు శాఖ కోపం గాని, విదేశాల్లోని మ్యూచువల్ ఫండ్ లేదా విదేశీ ఫైనాన్స్ సర్వీసుల కంపెనీ ప్రతినిధి హోదాలో గాని విదేశీ ద్రవ్య డిపాజిట్లను ఆహ్వానించడానికి గాని, వివిధ పథకాల క్రింద వ్యాపారం చేయడానికి గాని, భారతీయ రిజర్వు బ్యాంకు నుండి ముందస్తు అనుమతిని పొంది తీరాలి.

అటువంటి అనుమతిని కోరే ముందు బ్యాంకులు రిజర్వు బ్యాంకుకు క్రింది సమాచారాన్ని ఇవ్వవలసి ఉంటుంది.

- బ్యాంకు పేరు, కేంద్ర కార్యాలయం ఉన్న స్థలం, పూర్తి చిరునామా (ప్రాంతీయ కార్యాలయాలేమైనా ఉంటే, వాటి వివరాలు)
- దరఖాస్తుదారు బ్యాంకు కేంద్ర కార్యాలయాన్ని పర్యవేక్షించే, అధికార సంస్థ వివరాలు
- 'మూడీ' లేదా 'స్టాండర్డ్ అండ్ పూర్' వంటి ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థల నుండి పొందిన దీర్ఘ కాలానికి అన్వయించే రేటింగ్ వివరాలు.
- ఆ సంస్థ మార్కెట్ చేస్తున్న పథకం యొక్క పూర్తి వివరాలు

ఈ విషయమై దరఖాస్తులను చీఫ్ జనరల్ మేనేజర్ , డిబిఒడి, ఆర్‌బిఐ, సిఒ, సెంటర్-1, వరల్డ్ ట్రేడ్ సెంటర్, కఫ్ పారెడ్, ముంబయి 400 005 కు పంపవచ్చు.

ఈ పైన పేర్కొన్న ఆదేశాలు, స్థానిక పౌరులు అనుమతి పొందిన క్యాపిటల్ ఎకౌంట్ వ్యవహారాల్లో పెట్టుబడి పెట్టే స్వేచ్ఛను కాదనడం లేదని గమనించగలరు.

**అజిత్ ప్రసాద్**
మేనేజర్

పత్రికా ప్రకటన : 2003 - 2004/1098